
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 6 డిసెంబర్ 2024
5
తూర్పుగోదావరి



9న నన్నయలో బిఇడి స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఈ నెల 9న బిఇడి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని విసి ఆచార్య వై.శ్రీనివాసరావు తెలిపారు. బిఇడి రెండేళ్ల కోర్సుకు బిఎ, బి.కామ్, బి.ఎస్‌సి, బి.టెక్ డిగ్రీ పూర్తి చేసి ఎడ్-సెట్ 2024 పరీక్ష రాసిన వారు అర్హులని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులు 40 శాతం, ఒసి విద్యార్థులు 50 శాతం మార్కులు డిగ్రీలో పొంది ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 9న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తమ ఒరిజనల్ ధ్రువపత్రాలతో ప్రభుత్వం నిర్ణయించిన రూ.16,500 ప్రవేశ రుసుంతో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్, లేదా 7093008473 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

టీచర్ ఎంఎల్‌సి పోలింగ్‌కు ఓటెత్తారు

92.62 శాతం నమోదు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఆరు జిల్లాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. రికార్డు స్థాయిలో 92.62 శాతం నమోదైంది. 116 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి సంఘటనలకు తావులేకుండా పోలింగ్ ముగియడంతో యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ పోలింగ్ కోసం కాకినాడ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించారు. కంట్రోల్ రూమ్ నుంచి ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతం విడుదల చేశారు. బ్యాలెట్ బాక్సులను కాకినాడ జెఎన్‌టియుకెలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమంగా పుంజుకుంది. మధ్యాహ్నం రెండు గంటలకే 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగిసే సమయానికి 92 శాతానికిపైగా ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 95.21 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 88.70 శాతం నమోదైంది. మిగిలిన జిల్లాల్లో 91 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. మొత్తం 16,737 మంది ఓటర్లకు 15,502 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి తెలిపారు.



రాజమహేంద్రవరం తహశీల్దార్ కార్యాలయంలో బారులు తీరిన ఓటర్లు



ఓటు వేసిన మహిళా ఉపాధ్యాయులు



స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తూ...

విజయం తథ్యం : గోపిమూర్తి

ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల, ప్రజా సంఘాల మద్దతుతో పోటీలో నిలిచిన తనకు విజయం తథ్యమని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో నాయకులు, ప్రజా సంఘాల నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ శాతం ఎక్కువగా నమోదైందని, తప్పకుండా విజయం సాధిస్తాననే నమ్మకం ఏర్పడిందన్నారు. తాను గెలిస్తే పిడిఎఫ్ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై మండలిలో గళం విప్పుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి టీ.చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి అన్నారం, సీనియర్ యుటిఎఫ్ నాయకులు సత్తిరాజు, వర్మ, ప్రజాసంఘాల నాయకులు, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ కాకినాడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



జిల్లాల వారీగా పోలింగ్ ఇలా...

జిల్లా పేరు	మొత్తం ఓట్లు	పోలైనవి	శాతం
ఎఎస్ఆర్ జిల్లా	637	565	88.70
తూర్పు గోదావరి	2990	2753	92.07
ఏలూరు	2667	2444	91.64
కాకినాడ	3418	3118	91.22
అంబేద్కర్ కోనసీమ	3296	3138	95.21
పశ్చిమ గోదావరి	3729	3484	93.43

విద్యుత్ బిల్లుల షాక్

వినియోగదారులపై ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల బాదుడు

ఏడాదికి రూ.336 కోట్ల వరకూ భారం

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పి.నాగమణికి గత నెలలో రూ.1,200 వరకూ బిల్లు వచ్చింది. ఈ నెల ఏకంగా రూ.2,459 బిల్లు రావడంతో అవాక్కైంది. ఏంటి అని ఆరా తీయగా... సర్దుబాటు ఛార్జీలు అదనంగా రూ.1,100 కట్టాల్సి వస్తుందని తెలుసుకుంది. ఇప్పటికే కరెంటు బిల్లు ఎక్కువగా వస్తుందని ఆందోళన చెందుతున్న ఆమె.. ఈ నెల బిల్లు చూసి గగ్గోలు పెడుతుంది. ఈ సర్దుబాటు ఒక్క నాగమణికి మాత్రమే పరిమితం కాలేదు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులందరికీ సర్దు'పోటు' వర్తిస్తుంది. ఇప్పటికే ధరలతో సతమతమవుతూ అర్థాకలితో జీవనం సాగిస్తున్న సామాన్యులు పెరిగిన విద్యుత్ ధరలతో మరింత ఆందోళనకు గురవుతున్నారు.



Reading Mode : IR
DT:04-12-2024 Time :09:12 am
BNo 51272074449 5 GRP:M1
ERO RAJAHMUNDRY TOWN
SEC RAJAMAHENDRAVARAM-D2
DIST EAST GODAVARI
UNQ SC 20744495
SCNO 1432022204007877
NAME PILLANAGAMAN..
ADDR ARYAPURAM
CAT :1 PH :1
SCAT : LT Domestic Domestic
CONTRACTED LOAD 0.32KW
CONNECTED LOAD 0.32KW
MNo 4356242 MF:1.0

READING		MONTH	STS
PRES KWH	14525	04-12-2024	1
PREV KWH	14293	03-11-2024	1
AVG UNITS			201
BILLED UNITS			232
RMD			1.3KVA

ENERGY CHRG	1239.90
FIXED CHRG	10.00
CUST CHRG	55.00
ED	13.92
SURCHARGES	25.00
ED INT	0.19
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	106.36
FPPCA2 CHRG	71.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	-0.37
BILL AMOUNT	1521.00
GOVT SUBSIDY	162.00
BILL AFT SUB	1359.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/24	0.00
AFT 01/04/24	1100.71
NET BILL	2459.71
DUE DATE	18-12-2024
DISC DATE	03-01-2025

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గతంలో వినియోగించిన విద్యుత్‌కు ట్రూ అప్ ఛార్జీల పేరుతో చేస్తున్న వసూలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. రాబోయే నాలుగేళ్ల పాటు ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని చెప్పడంతో సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యుత్ ఉత్పాదన వ్యయం, కొనుగోలు ధరల వ్యత్యాసాన్ని గతంలో ట్రూ అప్ పేరుతో ఏడాదికి ఒకసారి లెక్కించి వసూలు చేసేవారు. కొత్త నిబంధన ప్రకారం ఇకపై ఏ నెలకు ఆ నెల విద్యుత్ బిల్లుతో కలిపి వసూలు చేస్తున్నారు. ట్రూ అప్ చార్జీల కిందగతంలో వాడుకున్న కరెంటుకు యూనిట్‌కు రూ.20పైసలు నుంచి 80 పైసలు వరకు వసూలు జరుగుతోంది. తాజాగా డిసెంబరు నుంచి ప్రతి నెలా కరెంటు బిల్లులో కలిపి రాబట్టుకోనున్నారు. దీని వలన ఉమ్మడి జిల్లాలోని వినియోగదారులపై ఏడాదికి రూ.336కోట్లకు పైగా భారం పడనుంది.

జిల్లాలో రోజుకు 20 మిలియన్ యూనిట్ల వినియోగం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 19.16లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 16.23 లక్షల గృహాల కనెక్షన్లు ఉన్నాయి. వీటితోపాటు, వాణిజ్యం, పరిశ్రమలు, తాగునీటి కనెక్షన్లు, వీధిలైట్లు తదితర కనెక్షన్లు 3.07 లక్షలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం రోజువారీగా 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. అందులో 8 మిలియన్ యూనిట్ల వరకూ గహ అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రత నెలా ఉమ్మడి జిల్లాలో సుమారు రూ.400 కోట్లు డిమాండ్ నోటీసులు (కరెంటు బిల్లులు) జారీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 80 లక్షల యూనిట్ల విద్యుత్‌ను నిత్యం వాడు తున్నారు. ట్రూ అప్ ఛార్జీలు యూనిట్‌కు 20పైసల లెక్కన వసూలు చేస్తే రోజుకు రూ.16 లక్షల చొప్పున నెలకు సుమారు రూ.4.80 కోట్ల వరకూ భారం ఉంటుంది. యూనిట్‌కు 0.60 పైసలు చొప్పున లెక్కిస్తే రోజుకు రూ.60 లక్షల చొప్పున నెలకు రూ.12 కోట్ల మేర గహ వినియోగదారులు చెల్లించాల్సి వస్తుంది. సరాసరిన రూ.28కోట్ల మేర భారం పడుతోంది. ఒక వినియోగదారుడు నెలకు 300 యూనిట్లు విద్యుత్ వాడితే ట్రూ అప్ చార్జీల కింద యూనిట్‌కు 80 పైసలు చొప్పున రూ.240 అదనంగా చెల్లించాల్సి వస్తోంది..

మారని విధానాలు

తాము అధికారంలోకొస్తే విద్యుత్ బిల్లులు పెంచబోమని వీలైతే తగ్గించేందుకు ప్రయత్నిస్తామని సాక్షాత్తూ టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు అనేక సభల్లో హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ట్రూ అప్ విద్యుత్ ఛార్జీల వడ్డనకు తెరతీశారు. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధన ధరలు, కొనుగోలు చేసే విద్యుత్ ధరల వ్యత్యాసాన్ని లెక్కించి ఆ లోటను భర్తీ చేసేందుకు ట్రూ అప్ చార్జీలు వసూలు చేసే తాజా నిర్ణయంతో ప్రభుత్వం ప్రజలకు మరోసారి షాక్ ఇచ్చింది.

నేడు, రేపు ఫుట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర కళాశాలల బాలుర ఫుట్‌బాల్ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహించనుననట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ చంద్ర ఆర్‌కె తెలిపారు. నేడు 6, 7వ తేదీల్లో వరుసగా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పోటీల్లో ముఖ్య అతిథిగా ఎకెఎన్‌యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సుధాకర్, ఆర్‌జెడి అఫ్ కమిషనరేట్ అఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎస్.శోభారాణి పాల్గొంటారని తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-కడియం

పొట్టిలంక ఫీడర్‌కు కొత్త పోల్స్ వేసే నిమిత్తం శుక్రవారం ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నట్టు ఆ శాఖ ఇఇ దాట్ల శ్రీధర్ వర్మ తెలిపారు. దీంతో వీరవరం, దామిరెడ్డిపల్లి, మురమండ గ్రామాలకు సంబంధించి వ్యవసాయ బోర్లకు, వీరవరంలోని గృహాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకున్న భోగవల్లి

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని ముక్కామలలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భోగవల్లి ప్రసాద్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ సీనియర్ నాయకులు పి.నాగేశ్వరరావు, చక్రవర్తి, రాజేష్, త్రిమూర్తులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పెళ్లిళ్లకు ధరల సెగ

పిఆర్‌సి బకాయిలు తక్షణం విడుదల చేయాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన పిఆర్‌సి బకాయిలు రూ.22 వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో గురువారం పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పిఆర్‌సి నేటివరకు చెల్లించలేదని, ఉద్యోగులను మోసం చేయడంలో ఒకరిని మించినోళ్లు మరొకరని విమర్శించారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేయడం సరి కాదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన వారిని వెన్నుపోటు పొడిచిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. గతంలో వాడుకున్న విద్యుత్‌కు ఇందన సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలను దోచుకోవడం సిగ్గు చేటన్నారు. అడ్డూ అదుపూ లేని నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో ప్రజలు ఇప్పటికే సతమతం అవుతుంటే రాష్ట్ర రహదారులపై టోల్ టాక్స్ వసూలు చేసే నిర్ణయం సరైనది కాదన్నారు. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకుని, ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉమమహేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఫకృద్దీన్ అలీ అహ్మద్, బి.కిషోర్, మహిళా జిల్లా కార్యదర్శి ఎన్.భవాని, జిల్లా కార్యదర్శి సిహెచ్.మనోహర్ కుమార్, సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు, పెన్షనర్స్ సంఘం నాయకులు ఐ.వి.సత్యం, ఎస్ఎం.ఆలీసాహెబ్, యు.కామేశ్వరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



శిబిరాన్ని సందర్శించిన వి.ఉమామహేశ్వరరావు

స్వర్ణాంధ్రలో ఘనంగా వాలంటీర్స్ డే

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రపంచవ్యాప్తంగా సమాజం, పౌరుల కష్టాలు అవసరాలు తీర్చడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. గురువారం స్థానిక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వాలంటీర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్ల శ్రీనివాసరావు, హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ అనూప్ కుమార్ జైన్, సురేష్ కుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ సమాజంలో అవసరంలో ఉన్న వారిని అక్కున చేర్చుకుని ఆదరించి కనీస అవసరాలైన భోజనం, వసతి, దుస్తులు వైద్యం తదితర సేవలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉచిత రీతిన అందిస్తున్నాయని తెలిపారు. ప్రకృతి విపత్తులప్పుడు పౌర సమాజం కష్టంలో ఉన్నప్పుడు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కల్పనతో పాటు ఎన్నో కష్టనష్టాలకోర్చి సేవలందిస్తున్నాయన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రభుత్వం గుర్తించి తగు ప్రోత్సాహం అందించాలని రాంబాబు కోరారు. డాక్టర్ బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ రెండున్నర దశాబ్దాలుగా బహుముఖ సేవలు అందిస్తూ స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అనూప్ కుమార్ జైన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ స్ఫూర్తితో తన స్నేహితులతో కలిసి సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతరం పుష్కరఘాట్ ప్రభుత్వాసుపత్రి వద్ద మొబైల్ ఫ్రీ ఫుడ్ సర్వీస్‌తో పాటు, లబ్ధిదారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, జి.దివ్యకుమారి, వై.హరికృష్ణ, జి.మీరా కుమారి, జె.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న స్వర్ణాంధ్ర రాంబాబు తదితరులు

నన్నయ వర్సిటీ యోగా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో యోగా టీమ్ సెలక్షన్స్‌ను గురువారం నిర్వహించారు. యూనివర్సిటీ యోగా హాల్ లో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి పురుషులు, మహిళలు హాజరై తమ ప్రతిభను కనపరిచారు. పోటీల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డు ఇన్‌ఛార్జి సెక్రటరీ ఆచార్య జి.సుధాకర్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు యోగా ఉపయోగపడుతుందని తెలిపారు. యోగాసనాలలో విద్యార్థులంతా పట్టు సాధించి, ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ యోగా పోటీల్లో చక్కని ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయనిర్మల మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయంలో యోగా పోటీల నిర్వహణకు సహకరించిన విసి ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులకు కతజతలు తెలిపారు. యోగా పోటీలలో ప్రతిభ కనపరిచిన పురుషులు, మహిళల టీములను ఎంపిక చేశారు. వీరు ఈ నెల 24 నుంచి 27 వరకు భువనేశ్వర్‌లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీలు డాక్టర్ కె.బాలసత్యనారాయణ, డాక్టర్ ఎ.సత్యనారాయణ, అబ్జర్వర్ ఎల్.రమేష్, సెలక్షన్ కమిటీ మెంబర్స్ డాక్టర్ శివశంకర్, ఇ.గౌరి అనూష, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు డా.బి.రామ్ గోపాల్, డేవిడ్, సుబ్రహ్మణ్యం, బాషా పాల్గొన్నారు.



యోగా పోటీలకు ఎంపికైన నన్నయ టీములు



సంక్రాంతి సంబరాల నిర్వహణపై చర్చిస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు

సంక్రాంతి సంబరాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-గోపాలపురం

వచ్చే సంక్రాంతి పండుగ సంబరాలను నియోజకవర్గ స్థాయిలో వేలచింతలగూడెంలో ఘనంగా నిర్వహించాలని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం వారితో ఆయన చర్చించారు. వేలచింతలగూడెంలో ఐదేళ్ల నుండి సంక్రాంతి సంబరాలను గ్రామస్థాయిలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. పిల్లల నుండి పెద్దల వరకు స్త్రీలకు, యువతకు సంబంధించి సంప్రదాయ పోటీలు, ముగ్గుల పోటీలు ఆటల పోటీలు, క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు. వచ్చే సంక్రాంతి పండుగ సంబరాలను వెల్లచింతలగూడెంలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఇల్లూరి రాంబాబు, పరిమి జగదీష్, పిన్నమనేని నాగేంద్ర, జ్యేష్ట శ్రీనివాసరావు, జ్యేష్ట శ్రీధర్, మద్దిపాటి రమేష్, కొర్లపాటి రాము, దుగ్గిరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతూ వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటున్నామని కమిషనరు కేతన్ గార్గ్ తెలిపారు. గురువారం ఉద్యోగుల సమస్యలపై ఆయన సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థలో 2,393 మంది వివిధ కేటగిరీల సిబ్బంది పని చేస్తున్నారు. తమ ఉద్యోగపరంగా పదోన్నతులకు సంబంధించి, జీతాలకు సంబంధించి, సెలవులకు సంబంధించి సమస్యలు ఉంటాయని, ఉద్యోగ నిర్వహణ పరంగా కూడా సమస్యలు ఉంటాయని వాటిని ప్రభుత్వ నిర్దేశాలకు లోబడి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 16 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ఉద్యోగులు భోజనాలు చేయడానికి ఒక హాలు కావాలని, పనివేళలు ముగిసిన తరువాత ఆడుకోవడానికి షటిల్ కోర్టు ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్ స్థలం, ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఎస్ఇ జి.పాండురంగారావు, మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎ.వినూత్న, ఇఇ మాధవి, మదర్షా అలీ, మేనేజరు అబ్దుల్ మాలిక్ అస్ఫర్, రెవెన్యూ అధికారి-2 సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

వెంకన్న హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-పెరవలి

మండలం, అన్నవరప్పాడులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీలను దేవాదాయ ధర్మాదాయ తనిఖీదారు జి.సత్య వరప్రసాద్ పర్యవేక్షణలో గురువారం లెక్కించారు. 38 రోజులకు మొత్తం రూ.4,46,995 ఆదాయం వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ ఎం.రాధాకృష్ణ, గ్రామస్తులు, శ్రీవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

పొదుపు నిత్య జీవితంలో భాగం కావాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉద్యోగులు తాము, వారి పిల్లల భవిష్యత్తు కోసం తమ జీవితంలో పొదుపును ఒక భాగంగా చేసుకోవాలని కమిషనర్ కేతన్‌గార్గ్ సూచించారు. గురవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు తమ వ్యక్తిగత ఆర్థిక నిర్వహణపై ఎల్ఐసి, పోస్టల్, ఎస్‌బిఐ, యుటిఐ, ప్రైవేటు ఆర్థిక సలహాదారులతో ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పొదుపును పాటించాలని, వచ్చిన జీతాన్ని సక్రమంగా వినియోగిస్తూ ఆర్థిక ఒడిదుడుకులు లేకుండా జీవితాన్ని సాఫీగా కొనసాగించవచ్చన్నారు. డిప్యూటీ కమిషనరు ఎస్.వెంకటరమణ, మేనేజరు అబ్దుల్ మాలిక్ అస్ఫర్ సిబ్బంది పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న విఆర్‌ఒను పరామర్శిస్తున్న సంఘం నాయకులు

కణుపూరు విఆర్‌ఒ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - కోరుకొండ

ఉన్నతాధికారుల ఒత్తిడి తట్టుకోలేక కణుపూరు గ్రామ రెవిన్యూ అధికారి తామాడ సత్యనారాయణ పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సత్యనారాయణ పని భారంతో పాటు ఉన్నతాధికారుల తీవ్ర ఒత్తిడి కారణంగా ఆత్మ హత్యాయత్నానికి పాల్ప డ్డాడని, రాజమహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని యూనియన్ నాయకులు తెలిపారు. ఆయనకు ఏమైనా జరిగితే అధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు హెచ్చరించరాఉ. జిల్లాలో అధికారుల ఒత్తిడితో విఆర్‌ఒలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులు తీరు మారకపోతే విధులు బహిష్కరిస్తామన్నారు.

ప్రశాంతంగా టీచర్స్ ఎంఎల్‌సి పోలింగ్

ఉపాధ్యాయ ఎంఎల్‌సి పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేటలో పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్ పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌డిఒ కృష్ణనాయక్ తదితరులు వున్నారు.

తాళ్లపూడి మండలంలో 93.33 శాతం పోలింగ్ జరిగిందని తహశీల్దారు రవీంద్రనాథ్ తెలిపారు. మండలంలో మొత్తం 36 మంది పురుష 24 మంది మహిళా ఓటర్లు ఉండగా వీరిలో 34 మంది పురుష 22 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

కోరుకొండ మండల పరిషత్ ఆవరణలో విద్యాశాఖధికారి కార్యాలయంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ముగింపు సమయానికి 71 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 73 ఓట్లు ఉండగా ఇందులో పురుషుల ఓట్లు 47 ఉండగా, 26 మహిళా ఓట్లు ఉన్నాయి. పోలింగ్ ముగిసే సరికి పురుషుల ఓట్లు 46, మహిళల ఓట్లు 25 పోలైనట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుస్వాగతం, రెవెన్యూ సిబ్బంది అత్తిలి మణితేజ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం నిడవోలు నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 392 కాగా 94 శాతం ఓటు హక్కు వినియోగిం చుకున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఐ.రాంబాబు తెలిపారు. పిడిఎఫ్ బలపరిచిన గోపి మూర్తి గెలుపు ఖాయమని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక ప్రక్రియను ఉండ్రాజవరం తహసిల్దార్ పిఎన్‌డి.ప్రసాద్, ఎఎస్‌పి ఎవి.సుబ్బరాజు పరిశీలించారు.

చాగల్లు మండలంలో 58 మందికిగాను 54 మంది పాల్గొన్నారని, 93 శాతం ఓటు పోలైనట్టు అధికారులు తెలిపారు. కొవ్వూరు మండలం 233 మందికి 209 మంది, తాళ్లపూడి మండలంలో 60 మంది 56 మంది పాల్గొనటుట తెలిపారు.

గోపాలపురం మండలంలో మొత్తం ఓట్లు 54 ఉండగా మొత్తం 52 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహశీల్దారు కె.అజయ్‌బాబు తెలిపారు. పురుషులు 39, మంది స్త్రీలు 13 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తుతో జిల్లా కేంద్రానికి తరలించారు.


గోపాలపురంలో పోలింగ్ సామగ్రి తరలిస్తున్న సిబ్బంది

పెరవలి మొత్తం ఓటర్లు 66 మంది ఉండగా సాయంత్రం నాలుగు గంటలకు 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నరని తహశీల్దారు డి.అచ్యుత కుమారి తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి సునీల్ పరిశీలించారు.

రాజానగరం మండలంలో 96.3 శాతం ఓట్లు పోలయ్యాయి. స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎన్నికల పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. దీనిలో మండలంలో మొత్తం 109 ఉపాధ్యాయుల ఓట్లకు గాను 105 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

దేవరపల్లి మండల పరిషత్ పాఠశాలలో పోలింగ్ ముగిసే సమయానికి 90 మందికి గాను 88 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 97.77గా నమోదయ్యిందని తహశీల్దారు రాజ్యలక్ష్మి తెలిపారు.


ఉండ్రాజవరంలో సహాయకునితో ఓటు వేసేందుకు వెళుతున్న ఉపాధ్యాయుడు


తాళ్లపూడిలో పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల సిబ్బంది


చాగల్లు శిబిరం వద్ద సిఐటియు రాష్ట్ర నాయకులు ఉమామహేశ్వరరావు


రాజమహేంద్రవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అబ్జర్వర్

7న పేరెంట్స్, టీచర్స్ మెగా సమావేశాలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఈ నెల 7న నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వసతులు, విద్యాబోధనను మెరుగుపరిచే నిమిత్తం ఈ మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలో నాణ్యతను పెంచడంతోపాటు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈ నెల 7న అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహిస్తామన్నారు. జిల్లాలో మొత్తం 987 ప్రభుత్వ పాఠశాలలకు గాను, 714 ప్రైమరీ పాఠశాలలు, 72 అప్పర్ ప్రైమరీ, 201, హైస్కూలు ఉన్నాయన్నారు. మొత్తం 987 పాఠశాలల్లోను పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించడానికి ఇప్పుటికే పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులందరికీ ఆహ్వాన పత్రికలు పంపించామన్నారు. ఈ సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. తల్లిదండ్రుల సలహాలు, సూచనలు మేరకు తమ పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉన్న పాఠశాలకు సంబంధించి భవిష్యత్తులో అవసరమైన విధి విధానాలు రూపకల్పనకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు. ఇది ఒక మంచి అవకాశమని తప్పనిసరిగా తల్లిదండ్రులు ఈ సదస్సులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు. తమ పిల్లల సమగ్ర వివరాలతో కూడిన ప్రోగ్రాస్ కార్డులను తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అందిస్తారని తెలిపారు. ప్రత్యేకంగా జిల్లాలో విద్యార్థులందరికీ ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులు కూడా పంపిణీ చేస్తారన్నారు. సమావేశాల్లో షెడ్యూల్‌ను కలెక్టర్ ప్రకటించారు.

ఉదయం 9 నుంచి 9.30 తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, అతిథులను విద్యార్థులు, ఉపాధ్యాయులు ద్వారం వద్ద ఉండి స్వాగతం పలుకుతారు. ఆయా తరగతి గదుల్లో విద్యార్థులు, తల్లితండ్రులు సమావేశమవుతారు. ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థి హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టును చదివి వినిపిస్తారు. దీనికోసం ప్రత్యేకంగా టేబుల్, కుర్చీని ఏర్పాటు చేస్తున్నారు. తల్లిండ్రులకు రంగోళి, టగ్ ఆఫ్ వార్ పోటీలను వారే నిర్వహిస్తారు. పాఠశాల మైదానంలో సంయుక్త సమావేశాన్ని జరుపుతారు. ఎస్ఎంసి సభ్యులు వేదికపైకి ఆహ్వానించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్కూల్ ప్రోగ్రెస్ రిపోర్టును వివరిస్తారు. పాఠశాల సాధించిన ఘనత, భవిష్యత్ లక్ష్యాలను తెలియజేస్తారు. అనంతరం సైబర్ క్రైమ్ గురించి ఉపాధ్యాయులు లేదా మహిళా పోలీస్ అవగాహన కల్పిస్తారు. ఉన్నత స్థానం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థులు, తమ విజయ గాథలను తెలియజేస్తారు. కార్యక్రమానికి హాజరైన ఇద్దరు అతిథులు ప్రసంగం, తదుపరి పాఠశాల అభివృద్ధిపై తల్లితండ్రులు, పూర్వ విద్యార్థుల నుంచి అభిప్రాయాలను, సలహాలను స్వీకరిస్తారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, విద్యార్థులకు, తల్లితండ్రులకు, అతిథులకు, పూర్వ విద్యార్థులకు శుభ దిన భోజనం ప్రారంభమవుతుంది.

రైతులకు ఆదర్శంగా సర్పంచ్ చంటి

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి సేంద్రియ వ్యవసాయఉత్పత్తులను పండిస్తూ రైతులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని సేంద్రియ వ్యవసాయ జిల్లా అధికారి తాతారావు అభినందించారు. గురువారం మాధవరాయుడుపాలెంలో చంటి వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. సర్పంచ్ చంటి తన భూమిలో సేంద్రియ వ్యవసాయంపై తనకున్న మక్కువతో సుమారు 15 ఎకరాలలో వరి, మరో 15 ఎకరాల్లో పెసలు, మినుములు, కూరగాయలు వంటి ఆహార ఉత్పత్తులను సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో పంటలకు విపరీతమైన ఎరువులు, పురుగుమందులు వాడడం వల్ల ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారని, కేవలం ఆహార పదార్థాల ద్వారానే క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నారన్నారు. వాటి నుండి రక్షించుకోవాలంటే మనం క్రిమిసంహారక మందులను విడనాడి సేంద్రీయ వ్యవసాయ ఆహార ఉత్పత్తులను వాడాలన్నారు. సర్పంచ్ చంటి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా సేంద్రియ ఆహార ఉత్పత్తులను పండిస్తూ తన కుటుంబానికి, స్నేహితులు, బంధువులకు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండమట్ల దుర్గారావు, వ్యవసాయ సిబ్బంది సతీష్, రాము, దొరబాబు, ప్రసాద్, దుర్గా ప్రకాష్ పాల్గొన్నారు.


వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అధికారి, సిబ్బంది

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిశీలన

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

మండలంలోని వెలగదుర్రులోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సర్వెలెన్స్ టీమ్ గురువారం పరిశీలించినట్టు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉషా దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె, ఈ కేంద్రం ద్వారా ప్రజలకు అందించే సేవలు, వాటి విధానం, సేవలు అందించే విధానంలో పాటించే పద్ధతులు, నియమాలు, రికార్డులు నిర్వహించే పద్ధతి, సిబ్బంది నైపుణ్యాలను అంచనా వేయడం తదితర అంశాలను పరిశీలించినట్టు చెప్పారు. డాక్టర్ ఎలాంగో, డాక్టర్ పంకజం అసెస్మెంట్ టీమ్ మెంబెర్స్‌గా రాగా, వీరికి సహాయకులుగా డాక్టర్ నవీన, డాక్టర్ సుధ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు ఎల్.కనక దుర్గ, బి.ప్రశాంతి, ఎ.సంధ్యా లక్ష్మి, డి.విజయలక్ష్మి, కె.బ్యూలా జాయ్, కె.రోజా, ఎఎన్ఎంలు పుష్ప కుమారి, బి.కుమారి, పాల్గొన్నారు.

స్మార్ట్ స్కూల్‌గా మార్చాలని వినతి

ప్రజాశక్తి - యానాం

స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌ను స్మార్ట్ స్కూల్‌గా మార్పు చేయాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును విద్యార్థులు కోరారు. స్కూల్లో టాయిలెట్స్ కొరత ఉండడంతో స్కూల్ హెచ్‌ఎం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన గురువారం హైస్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మిగతా హైస్కూల్స్ మాదిరిగానే తమ స్కూల్‌ను కూడా స్మార్ట్ స్కూల్‌గా మార్చాలని కోరారు. స్కూల్‌కు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. స్మార్ట్ స్కూల్స్‌కి సంబంధించి రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం, ఎంజిజి బాయ్స్ హైస్కూల్స్ ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు సూచించారు. అనంతరం టీచర్స్ అసోసియేషన్‌కి సంబంధించి డెలికేట్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని టీచర్ల యొక్క సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఔట్ సోర్సింగ్ స్టాఫ్ రావాల్సిన 14 నెలల బకాయిలను రప్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి-నిడదవోలు

గత వైసిపి, నేటి కూటమి ప్రభుత్వాలతో ప్రజలపై భారాలు మోపాయని, ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టికె.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం నిడదవోలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రమంతా సర్వ నాశనం అయిపోయిందని, ఆ నష్టాన్ని భర్తీ చేయడం ఇప్పుడు దాదాపు అసాధ్యమని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఛార్జీలు పెంచి మరింత భారం మోపారన్నారు. ప్రజలకి మంచి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ నూతన అధ్యక్షునిగా మేడవరపు భద్రం దొరను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, చిన్నం మురళీకృష్ణ, కారింకి వెంకటేశ్వరరావు, శాఖ పుల్లారావు, అగర్వాల్ హీరాలాల్, మహిళా అధ్యక్షురాలు శారద, బుద్ధన లక్ష్మణరావు, భావన రమేష్, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ సాయం

ప్రజాశక్తి-కడియం

కడియపులంక శివారు వెంకాయమ్మపేటలో బొబ్బ రవి గురువారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ పాటంశెట్టి రామ్‌జీ ఆ కుటుంబానికి తక్షణ సాయంగా రూ.పది వేల సొంత నిధులను అందజేశారు. గ్రామంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునే సర్పంచ్ రామ్‌జీని స్థానికులు ప్రశంసించారు. సర్పంచ్ వెంట వార్డు సభ్యులు గండి రమణ, పల్ల సూర్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి నూతన ఫీడర్ వర్క్ నిమిత్తం ఉదయం 07.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఎపి ఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు తెలిపారు. అచ్యుయ్యపాలెంలో ఫీడర్ ఉదయం 07.00 గంటల నుండి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, కావున గృహ మరియు వాణిజ్య వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేరాలు ఘోరాలు

మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

33 మద్యం సీసాల విక్రేత అరెస్టు చేసి, అతని బైక్ సీజ్ చేసి గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ సిహెచ్.విద్యాసాగర్, ఇంచార్జ్ ఎస్.రాము తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని గుమ్మిలేరుకు చెందిన ఇసుకపాటి సోహెల్ ఎలక్షన్ కోడ్ అమలును నిర్లక్ష్యం చేస్తూ తన బుల్లెట్ బైక్ పై 33 మద్యం సీసాలతో వస్తున్నాడు. ఈ క్రమంలో స్థానిక సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేసే లోపల పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విద్యాసాగర్, ఇంచార్జ్ ఎస్ఐ రాము తెలిపారు.

ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వ్యక్తి మృతిపై అతని సోదరుడు బాలయోగి చేసిన ఫిర్యాదు మేరకు ఖననం చేసిన మృతదేహానికి పోలీసులు గురువారం పోస్ట్‌మార్టం నిర్వహించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మర్లపాలెం కాశి వారి పేటకు చెందిన కాశి సత్యనారాయణ (45) గత ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతని మృతదేహాన్ని సోమవారం ఖననం చేశారు. అయితే మృతుడి సోదరుడు బాలయోగి కాశి సత్యనారాయణది ఆత్మహత్య కాదని, దీనిపై దర్యాప్తు చేయాలని చేసిన ఫిర్యాదుపై సిఐ ఎం.మోహన్ కుమార్, ఎస్ఐ డి.జ్వాలా సాగర్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అనంతరం వైద్యులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి భార్య విజయకుమారి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వ్యాపారంలో నష్టం వచ్చిందని మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసు వివరాలు ప్రకారం మండలంలోని నార్కెడిమిల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నాగ ఫణీంద్ర (27) పచ్చళ్ల వ్యాపారం చేస్తూ భార్యా, బిడ్డలను పోషించుకుంటున్నాడు. ఇటీవల కాలంలో పచ్చళ్ళ వ్యాపారంలో నష్టాలు రావడంతో మనస్థాపం చెందిన అతను ఈనెల 3న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

పేకాడుతున్న 9 మంది అరెస్టు

ప్రజాశక్తి-పెరవలి

మల్లేశ్వరంలో పేకాడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.13,170 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. పేకాట, కోడి పందేలు, బెట్టింగ్ వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామంలో గురువారం సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, కేసు నమోదు చేసినట్లు పెద్దాపురం ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పశుగ్రాసాల సాగుకు సాయం

ప్రజాశక్తి-చాగల్లు

5 ఎకరాల లోపు భూమి కలిగిన ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు, చిన్న, సన్నకారు రైతులకు పశు గ్రాసం సాగు చేసుకునేందుకు ప్రభుత్వం సాయం అందిస్తోందని పశు వైద్యాధికారి డాక్టర్ యు.ముకేశ్ తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులు తమ పశువులకు పోషకమైన పశుగ్రాసం అందించగలరని తెలిపారు. తమ సొంత భూమిలో రైతు 10 నుంచి 50 సెంట్ల వరకూ బహు వార్షిక పశుగ్రాసం సాగు చేసుకోవచ్చని తెలిపారు. దుక్కి దున్నడం, విత్తనాలు, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, ఎరువుల కోసం ఆర్థిక ప్రోత్సాహం ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆర్థిక సంవత్సరంలో పశుగ్రాసం పెంచడానికి 100 రోజుల పని దినాలు కల్పిస్తారని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తుకు ఆధార్, జాబ్ కార్డు, కుల ధ్రువపత్రం, పొలం 1 బి ఫారం, బ్యాంక్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు జెరాక్స్‌ను గ్రామసభ తీర్మానంతో అందించాన్నారు.

మినీ గోకులం షెడ్ల పరిశీలన

ప్రజాశక్తి-గోపాలపురం

మినీ గోకులం షెడ్ల పనులు త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గోపాలపురంలో నిర్మాణంలో ఉన్న మినీ గోకులం షెడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మినీ గోకులం షెడ్లు 675 మంజూరైనట్టు తెలిపారు. అందులో 588 షెడ్లు నిర్మాణం పనులు పలు దశల్లో ఉన్నట్టు తెలిపారు. మండలంలో ఆరు పశువుల సైజు గల 24 షెడ్లు మంజూరైనట్టు తెలిపారు. ఒక్కొక్క షెడ్డుకు రూ.2.30 లక్షల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. 2018-19లో మినీ గోకులంలో నిర్మించిన షెడ్లకు పశు సంవర్ధక శాఖ ద్వారా బిల్లులు చెల్లించినట్టు తెలిపారు. ఈ షెడ్లు పశువులకు ఎంతో ఉపయోగకరంగా, రక్షణగా, సురక్షితంగా ఉంటాయని తెలిపారు. ఈ షెడ్లను ఈ నెల లోపు పూర్తి చేయాలని తెలిపారు.

ఐటిఐ కళాశాల మంజూరు

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం నియోజవర్గానికి ఐటిఐ కళాశాల మంజూరైంది. గురువారం ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. దీనికి సంబంధించి అధికారులు ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణను కలిసి వివరాలు వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సాధించడానికి ఎంఎల్ఎ బలరామకృష్ణ కృషి చేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో సైతం డిగ్రీ, ఇంటర్, ఐటిఐ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్‌ను కలిసి మాట్లాడారు. దీనిపై నియోజకవర్గ ప్రజలు, విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.